# పబ్లిక్ టెలిఫోన్

పసుపులేటి తాతారావు





బస్సు దుమ్ము రేపుకుంటే వచ్చి స్టాండ్‌లో ఆగింది. ఎయిర్ బాగ్ చంకన తగిలించుకొని రాజు దిగాడు. జేబులోంచి పాకెట్ దువ్వెన తీసి రేగిన జుత్తును దువ్వుకున్నాడు.

అదో చిన్న పల్లెటూరు. రాజు తన స్కూలు చదువంతా అమ్మమ్మ, తాతగార్ల ఇంటిలో ఉంటూ చదువుకున్న దీ ఊళ్లోనే. కాలేజీ సెలవుల్లో కొన్ని రోజులు సరదాగా గడిపి పోదామని వచ్చాడు. అదీగాక చిన్ననాటి నేస్తాల్ని చూసినట్టూ ఉంటుంది.

చిన్ననాటి నేస్తాలందరిలోకీ రవి ఎక్కువ సన్నిహితుడు. వాళ్ల పక్క ఇంట్లో ఫోన్ ఉంది. తానీ ఊరు వచ్చిన సంగతి ఫోన్ చేసి చెప్పేస్తే మరో గంటకల్లా రెక్కలు కట్టుకొని వాలిపోతాడు. ఆ తర్వాత మిగతా స్నేహితుల్ని కలవొచ్చు. అలా ఆలోచించి రాజు దగ్గర్లో ఉన్న పబ్లిక్ టెలిఫోన్ దగ్గరికి వెళ్లాడు. కానీ అప్పటికే ఎవరో మాట్లాడుతున్నారు.

రవితో ఫోన్లో మాట్లాడ్డం అతనికేమీ అర్జంట్ కాదు. ఆ వ్యక్తి మాట్లాడ్డం పూర్తి అయ్యే వరకు ఆగవచ్చు. కానీ అతనిది కొంచెం దుందుడుకు స్వభావం. అనుక్షణం ఏదో ఒక తమాషా చేయాలని ఉబలాట పడుతూ ఉంటాడు. దానికి అతను పెట్టుకున్న పేరు 'డైనమిజం'

హడావుడి పడుతున్నట్టుగా కనిపిస్తూ ఫోన్ మాట్లాడుతున్న వ్యక్తిని సమీపించి "క్షమించాలి అవతల రెండు గ్రూపులు గొడవపడి కర్రలతో బాదుకుంటున్నారు. క్షణం ఆలస్యం జరిగినా మూకుమ్మడి హత్యలు జరిగిపోతాయి. అర్జంటుగా పోలీసులకి ఫోన్ చేయాలి" అంటూ అమాంతం అతని చేతిలోని ఫోన్ లాక్కొని ఏదో నెంబర్ గిరగిరా రెండు మూడుసార్లు తిప్పి "హలో పోలీస్ స్టేషన్... ఇక్కడ శ్యామలాంబ వీధిలో గొడవలు జరిగి పోతున్నాయి. పరిస్థితి చాలా తీవ్రంగా... అబ్బా ... నే నెవరన్నది అంత ముఖ్యమా?... నా మాట వినండి. పరిస్థితి విషమించేలా... సరే. నేను చెప్పాల్సింది చెప్పాను. ఆపైన మీ ఇష్టం" అంటూ ఫోన్ పెట్టేశాడు రాజు.

రాజు మాట్లాడుతున్నంత సేపూ ఆ వ్యక్తి చూస్తూ నిలబడ్డాడే తప్ప ఇంకేం అనలేక పోయాడు.

టెన్షన్ ఫీలయిన వాడిలా కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుని రాజు మరో నెంబర్ తిప్పాడు. అప్పుడు వారించబోయా డా వ్యక్తి.

రాజు అతన్ని చేత్తో ఆగమన్నట్టు సైగ చేసి నెంబర్ తగలడంతో మాట్లాడసాగాడు.

"నమస్కారమండీ. మీ ఇంట్లో అద్దెకుండే రవిని ఒకసారి పిలుస్తారా?"

రెండు మూడు క్షణాల తర్వాత రవి లైన్లోకి రావడం, రాజు మాట్లాడ్డం జరిగిపోయాయి. రాజు డబ్బులు చెల్లించి వెళ్లిపోబోతూంటే ఆ వ్యక్తి అడిగాడు.


## సంఘనీతి

అరుణాచల రమణుని శిష్యుడు, ఆశ్రమ వాసి అయిన శ్రీ కుందుగుంటి కృష్ణయ్య చెప్పిన ఉదంత మొకటి పరిశీలిస్తే, మానవ స్వభావాన్ని రమణుడు ఎంతగా కాచి వడ బోశాడో మనకు తెలుస్తుంది.

"ఆశ్రమంలో చాలా ఏళ్లుగా భగవాన్ సేవ జేస్తూ ఉండిపోయిన ఒక ఆశ్రమ నివాసి సమీపాన ఉన్న తిరువణ్ణామలై నగరంలోని ఒక స్త్రీతో సాంగత్య మేర్పడినందువల్ల, ఎవరికీ తెలీకుండా రహస్యంగా అప్పుడప్పుడూ ఆమె ఇంటికి వెళ్లి వస్తుండేవాడు. ఈ విషయాన్ని పసిగట్టిన ఆమె బంధువులు ఇతణ్ణి ఏదో ఒక రోజున ఆ ఇంటి వద్దనే పట్టుకొని మట్టు పెట్టాలని నిశ్చయించు కున్నారు.

ఒకనాడు రాత్రి ఆమె ఇంటివద్ద అతడు దొరకనే దొరికాడు. చంపిన తర్వాత శవాన్ని ఎలా వదిలించుకోవాలి అనేవిషయం తేములక, అవతల కూచొని చర్చించుకోడానికి వెళ్తూ, ఇతణ్ణి కాళ్లూ చేతులూ గట్టిగా కట్టి ఒక గదిలో పడేసి తాళం పెట్టి వెళ్లారు. అతడేదో ఉపాయంతో తప్పించుకుని ఆశ్రమం వైపు పరుగెట్ట నారంభించాడు. అతణ్ణి బంధించిన వారు అది గమనించి అతణ్ణి వెంటాడారు. అతడు వీరికి చిక్కకుండా వేగంగా పరుగెట్టి ఎలాగోలా ఆశ్రమం గేటు లోపలికి ప్రవేశించాడు. ఆశ్రమంలోనికి తామూ వెళ్లడానికి వీరికి సంకోచమై, ఏమీ చేయలేక వెనక్కు తగ్గారు.

అతడు హడావుడిగా రమణుడుండే హాలు



# నైమిశం

నీలంరాజు లక్ష్మీప్రసాద్

లోనికి వెళ్లి, వణుకుతూ నేలమీద బోర్లా పడి "రక్షించండి, రక్షించండి" అని ప్రాధేయ పడ్డాడు. భగవాన్ హాలు తలుపులు మూయుమని ఆజ్ఞాపిస్తూ "భయపడకు. ఏమి జరిగిందో చెప్పు" అన్నాడు. అతడు చెప్పిందంతా విని అర్థం చేసుకొని అతడిపై జాలితో "ఇక భయపడకు. వెళ్లి పడుకో" అని ధైర్యం చెప్పాడు. మర్నాటి నుండీ ఆ మనిషి తన పనులు మామూలుగా చేసుకోనారంభించాడు. భగవాన్ మళ్లీ ఆ ప్రస్తావన తీసుకు రానేలేదు.

ఈ వృత్తాంతం ఊరంతా తెలిసింది. ఆశ్రమ వాసులు ఆ మనిషిని ఆశ్రమం నుండి తొలగించక పోతే ఆశ్రమానికి చెడ్డ పేరు వస్తుందని వెంటనే పంపించి వేయాలని పట్టుబట్టారు. అందరి ముందూ ఆ మనిషిని భగవాన్ తన సమక్షంలోకి పిలిపించి అతడితో ఇలా అన్నాడని రాస్తారు శ్రీ కృష్ణయ్య : "నువ్వేదో తప్పు చేశావు. కానీ ఆ రహస్యం దాచలేకపోయినందు వల్ల పట్టుబడ్డావు. ఇతరులు ఇంతకన్నా పెద్ద పనులు చేస్తుంటారు కానీ, పట్టుబడకుండా జాగ్రత్త పడడం చేతవును. ఈ పట్టుబడని వారంతా పట్టుబడ్డ నువ్వు ఈ ఆశ్రమం నుండి వైదొలగాలి అంటున్నారు. ఇక ఇక్కడ నీ బ్రతుకు దుర్భరం చేయగలరు కాబట్టి కొంతకాలం పాటైనా నువ్వీ ఆశ్రమం వెలుపల ఉండడమే మంచిది" అని చెప్పి పంపాడు.

ఆ వ్యక్తి ఆశ్రమం వెలుపల నివసించే భక్తుల మధ్య కొంతకాలం గడిపి, ఆటు తర్వాత ఆశ్రమానికి తిరిగి వచ్చాడు.

శీలరాహిత్యాన్నీ, దుర్బలతనూ ఏ సాధు పురుషుడూ సహించడు, సమర్థించడు. కానీ ఆలనాటి జీసస్ మాదిరాను క్షమిస్తూ, "ఇక ముందు ఇలా బ్రతకకు" అని చెప్పి పంపినట్లే, రమణుడు కూడా ఇతణ్ణి క్షమించాడు.

స్వామీ వివేకానందుడు సంఘనీతిని గురించి మాట్లాడుతూ "సాంఘిక శిక్షా స్మృతులకు భయపడే మాత్రమే మనము నీతిగా మెలగు తున్నాము" అన్నాడు. నిజంగా పరివర్తన చెందని ఆశ్రమ వాసుల్ని గురించీ, మనబోటి వారిని గురించీ, అరుణాచల రమణుడికి కూడా అదే అభిప్రాయ మున్నట్లు కనిపిస్తుంది. ⊙

"అర్జంట్ విషయం మాట్లాడుతుంటే మధ్యలో లాక్కున్నది కాక ఇంకో నెంబర్‌కి కూడా మాట్లాడ్డం ఏమన్నా న్యాయంగా ఉందా?"

"పనిలో పని. అయిపోతుందని మాట్లాడాను. సారీ ఫర్ ది ట్రబుల్" అని చిన్నగా నవ్వి మరో మాటకు తావు లేకుండా అక్కడి నుంచి కదిలి వెళ్లిపోయాడు.

ఆ వ్యక్తి ఇంకేమనగలడు?

★ ★ ★

చాన్నాళ్ల తర్వాత ఒకరి నొకరు చూసుకో గానే స్నేహం లోని తీయదనం వెల్లువలై పొంగి రాజు, రవి కౌగిలించుకున్నంత పనిచేశారు. చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

"ఎప్పుడో చెప్పిన ఫోన్ నెంబర్ బాగానే గుర్తు పెట్టుకున్నావే?" అన్నాడు రవి.

"అలా అంటే గుర్తొచ్చింది. నీకు ఫోన్ చేసేటపుడు ఎవడో జిడ్డులా ఫోన్ వదలకుండా మాట్లాడేస్తుంటే చిన్న తమాషా చేసి వాడి దగ్గర ఫోన్ లాక్కొని నీకు ఫోన్ చేశాను" అన్నాడు రాజు.

"ఏం చేశావేమిటి?"

"ఏంలేదు. శ్యామలాంబ వీధిలో రెండు గ్రూపుల మధ్య తగవులు పెట్టేశానంతే" అంటూ బస్టాండ్‌లో జరిగిన సంగతి వివరించి చెప్పి పకపకా నవ్వాడు.

కానీ రవి నవ్వలేదు. అతని ముఖంలో సీరియస్‌నెస్ చోటు చేసుకుంది. "అయితే నీ దుడుకు స్వభావం ఏమాత్రం తగ్గలేదన్నమాట" అన్నాడు.

"లైఫ్‌లో ఆ మాత్రం థ్రిల్ ఉండాలి గురూ" అన్నాడు రాజు.

"నిజమే. కానీ మన థ్రిల్ మరొకరికి హెల్ కాకూడదు." అన్నాడు రవి.

అయితే నాలోనే కాదు. నీలోనూ అప్పటికీ ఇప్పటికీ ఎలాంటి మార్పు లేదు. "అయినా నే నేమంత ఘోరమైన నేరం చేశాను? వాడికంటే ముందు నేను ఫోన్ చేయడం కోసం చిన్న అబద్ధం ఆడాను. అంతే కదా?" అన్నాడు రాజు.

"కానీ అతను మాట్లాడుతున్న ఫోన్ కాల్ ఎంత విలువైనదో, క్షణకాలం ఆలస్యమైతే దానివల్ల కలిగే నష్టమెంతో ఎవ రూహించగలరు? ఏది ఏమైనా నువ్వు చేసిన పనిని నేను హర్షించలేను" అన్నాడు రవి.

"ఆల్‌రైట్. నేను చేసింది తప్పే. చాలా?" అన్నాడు రాజు ఇంక ఆ ప్రసక్తి పొడిగించడం ఇష్టం లేక.

"నువ్వు చేసింది తప్పు అని తేల్చడం నా ఉద్దేశ్యం కాదు. కేవలం నన్ను పిలవడానికి మాత్రమే ను వ్వా ఫోన్ లాక్కొని ఉంటే మాత్రం తప్పని నే నంటున్నాను. ఎందుకంటే అది నీకు అర్జంట్ కాదు కాబట్టి, అవతల వ్యక్తికి అది అర్జంటో, కాదో మనకి తెలీదు కాబట్టి. అది పబ్లిక్ టెలిఫోన్. ప్రజలందరికీ దానిమీద సమానమైన హక్కుంది. బలమైన కారణం లేకుండా మరొకడి హక్కును చేజిక్కించుకునే అధికారం ఎవరికీ లేదు. అవునా?' ' అడిగాడు రవి.

రాజు చిన్నగా తలూపాడు.

"ఆ మాట కొస్తే పది రోజుల క్రిందట నీకంటే అన్యాయంగా ఒకడి చేతిలోని ఫోన్ లాక్కొని మాట్లాడాను. తెలుసా?"

రాజు ఆశ్చర్యంగా చూశాడు. "నువ్వా?" అన్నాడు.

"అవును. నేనే. కాలర్ పట్టుకొని బయటికి నెట్టి మరీ మాట్లాడాను. ఎందుకో తెలుసా? దాని వెనుక బలవత్తరమైన కారణం ఉంది గనుక. ఆ సంఘటన మానవతా విలువలతో ముడిపడి ఉంది గనుక."

రాజు కుతూహలంగా వింటూంటే రవి చెప్పుకు పోతున్నాడు.

"పబ్లిక్ ఫోన్‌లో మాట్లాడుతున్న వ్యక్తిని ఇద్దరు

వృద్ధ స్త్రీలు అతి దీనంగా ప్రాధేయ పడుతున్నారు. అతను వాళ్లకేసి రోతగా చూస్తూ ఈసడించుకుంటున్నాడే తప్ప ఫోన్ ఇవ్వడం లేదు.

ఆ స్త్రీలు చదువు సంధ్యలు లేని వారులా ఉన్నారు. కట్టుకున్న బట్టలు అక్కడక్కడా చిరిగి వారి దారిద్ర్యాన్ని సూచిస్తున్నాయి. బహుశా అతనలా చులకన చేయడానికి అదే కారణమేమో.

"నేను దగ్గర పడ్డాకా నన్ను బ్రతిమాలడం ప్రారంభించారు. "బాబ్బాబు! మీరయినా చెప్పండా బాబుకి. పురిటి నొప్పులతో పిల్ల మెలికలు తిరిగి పోతోంది. దాని మొగుడికి ఫోన్‌లో చెప్పాలంటే ఈ బాబు ఫోనట్టుకొని వదలి పెట్టట్లేదు. ఏటి సేసేది బాబు!" అంటూ లబోదిబో మన్నారు వాళ్లు.

"వాళ్లు మాటల వల్ల నాకు అర్థమైంది ఏమిటంటే పురిటి నొప్పులతో మెలికలు తిరిగిపోతున్న అమ్మాయి భర్త అయిదారు కిలోమీటర్ల దూరంలో ఏదో ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఏమాత్రం కష్టంగా ఉన్నా తనకు తెలియజేయమని ఆఫీస్ ఫోన్ నెంబర్ ఇచ్చి వెళ్లాడు. వీళ్లు ఫోన్ చేసి సంగతి చెపితే అతను అంత దూరం నుంచీ సైకిల్ మీద రావాలి.

"నేను ఫోన్‌లో మాట్లాడుతున్న వ్యక్తి వైపు చూశాను. ఈ లోకంలో లేడు. ప్రియురాలితో కాబోలు తన్మయత్వంతో సరాగాలు పోతున్నాడు. నాకు ఒళ్లు మండింది. రోమ్ నగరం తగల బడిపోతోందని తెలిసీ ఫిడేల్ వాయించుకుంటూ ఆనందించిన నీరో చక్రవర్తి గుర్తొచ్చాడా క్షణంలో.

"ఫోన్ నెంబర్ రాసి ఉన్న కాగితం ముక్కని అందుకొని, ఆ వ్యక్తిని చొక్కాపట్టి బయటకీడ్చి నేనే ఫోన్ చేశాను. అవతల వ్యక్తి దొరికాడు. విషయం అతనికి తెలియ జేశాను.

"వృద్ధ స్త్రీలు కృతజ్ఞతా పూర్వకంగా చూసి వెళ్లి పోయారు. నేను చొక్కా పట్టుకున్న వ్యక్తి తిరగబడ బోయాడు. కానీ నా పర్సనాలిటీ చూసి ఆగిపోయాడు. ఆ విధంగా ఒక్కో చోట దౌర్జన్యం కూడా అవసరమూ అవుతుంది. అయితే అది మంచి పనికి మాత్రమే ఉపయోగించగల నిగ్రహం ఉండాలి" అన్నాడు రవి.

రాజు ఆశ్చర్యంగా చూశాడు. "చాలా బాగుంది. అయితే నువ్వు కూడా అప్పుడప్పుడు సాహసాలు చేస్తూంటా వన్న మాట" అన్నాడు.

"అవును. దానివల్ల ఒక మంచిపని జరిగింది కదా. ఆ వ్యక్తి సైకిల్ తొక్కుకుంటూ అయినా సకాలంలో తన భార్యని చేరుకొని అండగా ఉండగలిగాడు. కథ సుఖాంతం అయింది. ఈ రోజు నువ్వు అబద్ధం ఆడి ఫోన్ లాక్కున్నది కూడా ఆ వ్యక్తి నుంచే" అన్నాడు రవి.

రాజు ఉలిక్కి పడ్డాడు. "ఏమిటి నువ్వనేది? అతనే అని ఎలా చెప్పగలవు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"అప్పుడతను మాట్లాడుతన్నది నాతోనే కాబట్టి. ఆ రోజు నేను చేసిన సహాయానికి కృతజ్ఞతగా ఈ రోజు అతను నాకో ముఖ్యమైన సమాచారాన్ని అందివ్వబోయాడు. మధ్యలో నువ్వు అడ్డు తగలకుండా ఉండుంటే అతనందించిన సమాచారం మూలంగా పదివేల రూపాయల నష్టం వాటిల్లకుండా కాపాడుకోగలిగి ఉండేవాణ్ణి. అందుకే నేనన్నది - ఎవరి ఫోన్ కాల్ ఎంత ముఖ్యమో, ఎంత అర్జంటో ఎవరూ ఊహించలేరని."

"పదివేల రూపాయల నష్టమా- అదెలా?" అయోమయంగా అడిగాడు రాజు.

"చెల్లి పెళ్లి నిమిత్తం పట్నం వెళ్లి పదివేల రూపాయల విలువ చేసే నగలు కొని అమ్మ, చెల్లి వస్తున్నారు. బస్టాండ్‌లో రిక్షా కోసం ఎదురు చూస్తుంటే ఎవడో దొంగ స్కూటర్ మీంచి హేండ్ బాగ్ లాక్కొని పారిపోయాడట. ఆరోజు నావల్ల సహాయం పొందిన వ్యక్తి కంట అది పడింది. అతను వెంటనే నాకు ఫోన్ చేసి జరిగింది చెప్పి స్కూటర్ మా ఇంటివైపు వెళ్లింది కాబట్టి వెంటనే బయటికి వెళ్లి చూస్తే కనబడొచ్చని చెప్పాడు. అతను స్కూటర్ రంగు, నెంబర్ చెప్పబోతుంటే లైన్ కట్ అయ్యింది.

"రెండు నిముషాల తర్వాత మళ్లీ అతను ఫోన్ చేసి స్కూటర్ రంగు, నెంబర్ చెప్పాడు. నేను వెంటనే ఫోన్ పెట్టేసి కర్రపుచ్చుకొని రోడ్డు మీదకి వెళ్లాను. దురదృష్టవశాత్తూ ఆ స్కూటర్ నా కళ్ల ముందు నుంచే వెంట్రుక వాసిలో తప్పించుకొని వెళ్లిపోయింది.

"ఆ వ్యక్తి మూడోసారి ఫోన్ చేశాడు. స్కూటర్ కనబడింది కానీ, దాటి పోయిందని చెప్పాను. మధ్యలో ఒక వ్యక్తి అబద్ధం చెప్పి తన నుంచి ఫోన్ లాక్కొని ఉండకపోతే నా పదివేల రూపాయల నగలు పోయి ఉండక పోను కదా అని అతను చాలా బాధ పడ్డాడు. ఏం చేస్తాం? ఎవరికేది ప్రాప్తమో అది జరగక తప్పదు కదా?" అన్నాడు రవి.

రాజు గిల్టీగా ఫీలయ్యాడు.

"వెరీ వెరీ సారీ రవీ. అనాలోచితంగా చేసిన నా పని ఇంత అనర్థానికి దారి తీస్తుందని ఊహించలేక పోయాను. థ్రిల్ పేరుతో నేను చేసిన నిర్వాకం నా స్నేహితుడికే అపకారం చేస్తుందని తెలిసుంటే అసలా ఆలోచనే చేసి ఉండక పోదును" అన్నాడు పశ్చాత్తాపంగా.

"ఈరోజు నీ స్నేహితుడికి జరిగింది కాబట్టి నీకు తెలిసే అవకాశం కలిగింది. వేరే ఎవరికయినా హాని జరిగితే నీకు తెలిసే అవకాశమే లేదు" అన్నాడు రవి.

"అందుకే ఇకనుంచి మన థ్రిల్ మరొకరికి హెల్ కాకూడదన్న నీ స్లోగన్‌ని శిరసావహిస్తున్నాను." సిన్సియర్‌గానే చెప్పాడు రాజు.


## సిద్ధ అద్భుత ఉంగరం ఉచితం

మీరు చింతిస్తున్నారా? ఎందుకు? మా ఆశ్రమం నుంచి ఒక ఉంగరం తీసుకోండి. దీనిని ధరించినా లేదా మీ దగ్గర ఉంచుకున్నా, మీరు తప్పని సరిగా మీ ప్రేమికుడు లేదా ప్రియమైన వారి మనస్సును గెలుచుకుంటారు. వ్యాపారంలో విజయం సిద్ధిస్తుంది. పరీక్షలో ఉత్తీర్ణులవుతారు. రుణ విముక్తులవుతారు. కేసులలో విజయం సాధిస్తారు. ఉద్యోగం వస్తుంది. రాయిలాంటి పురుషుడు లేదా స్త్రీలను జయిస్తారు. అంటే మీరు అన్ని రంగాలలో విజయం సాధిస్తారు. మా ప్రత్యేక అనుష్ఠానం సందర్భంగా, ఈ "చమత్కారి" ఉంగరం మీకు కొన్ని రోజుల కొరకు ఉచితంగా పంపబడును. మీ సమస్యలు మరియు కోరికలను వెంటనే వ్రాయండి.

AKHAND JYOTHI ASHRAM - A3
P.O. LAL BIGHA (GAYA)